బంగారం లాంటి
జీవితం
వ్యసనాలకు బలైపోతుంది
చివరికి ఏం మిగిలింది?

# బెహరా ఎర్రమ రాజు కధ

# ఆడది తలిస్తే...

ఆరోజు ఫస్ట్ తారీఖు!

ఆఫీస్ అవ్వగానే అలేఖ్య కౌంటర్ దగ్గరికెళ్ళి కేషియర్ ఇచ్చిన సీలం కవరు అందుకుంది.

ఆ కవరుమీద పేరు, ఉద్యోగం, జీతం మినహాయింపు టైపుచేసి ఉన్నాయి.

అలేఖ్య కవరు తీసుకుని ఎదురుగా ఉన్న బెంచీమీద కూర్చుని డబ్బు లెక్కపెట్టసాగింది.

అన్నీ కొత్తనోట్లే కావటం వలన గరగర లాడుతున్నాయి.

"ఇంకా అవలేదూ?" వాణీజ్ఞానప్రసూన వచ్చి భుజం తట్టింది.

డబ్బు బేగ్‌లో పెట్టి అలేఖ్య లేచింది.

"నీ పేమెంట్ అయిందా?" అలేఖ్య అడిగింది.

జవాబుగా తలాడించింది వాణీజ్ఞానప్రసూన.

ఇద్దరూ కాంపౌండ్ దాటి బయటకు వచ్చారు.

స్టాఫ్‌లో చాలామంది ముఖాలు సంతోషంగా వెళ్ళిపోతున్నాయి.

'ఈ ఆనందమెంతసేపు... క్షణభంగురం...' అలేఖ్య నవ్వుకుంది. బస్‌స్టాప్‌కి వచ్చారిద్దరూ!

"మన సూపర్ బజార్ ప్రోగ్రాం ఉందా?" వాణీజ్ఞానప్రసూన అడిగింది.

"ఆనవాయితీ తప్పించటం ఎందుకూ?"

పుష్పక విమానంలా వచ్చింది బస్సు.

ఎక్కడాన్కి, దిగటాన్కి డార్విన్ సిద్ధాంతం 'స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్' గుర్తుకు




వచ్చింది- వాణీజ్ఞానప్రసూనకు.

అలేఖ్య ఎలాగో ఎక్కేసింది.

ఇంతలో కండక్టర్ బెల్ కొట్టాడు.

సిటీబస్సు బయలుదేరింది.

వాణీజ్ఞానప్రసూన ఎక్కలేకపోయినందుకు వ్యాకులపడింది అలేఖ్య.

సూపర్ బజార్ దగ్గర దిగి లోపలకు నడుస్తుంటే వాణీజ్ఞానప్రసూన స్వాగతం

చెప్పింది.

"అరె... నాకంటే ముందుగా నీవెలా వచ్చావు?" ఆశ్చర్యపోతూ అడిగింది.

"ఆటోలో నీకంటే ముందొచ్చాను"

పది నిముషాల్లో అలేఖ్య తన పని ముగించుకుంది.

వాణీజ్ఞానప్రసూనకు చాదస్తం ఎక్కువ.

అందుకే గంటకు పైగా ఆలస్యమైంది.

వాణీజ్ఞానప్రసూన ఆటోను పిలిచింది.

"ఇప్పుడే వస్తామండు..." పంపి ఆమెకిచ్చి లోపలకు వెళ్ళింది అలేఖ్య. అలేఖ్య రాగానే ఆటో బయలుదేరింది.

"మళ్ళీ వెళ్ళావేం?"

"మావారికి బ్లేడ్లు మరిచిపోయాను. పొద్దుటే అక్షింతలు తినాలి"

"నువ్వు అమరుస్తున్నావు కనుకనే చిందులు తొక్కుతున్నాడు"

అలేఖ్య మాట్లాడలేదు.

వాణీ అన్నది యదార్థమే!

తను ఎదుర్కొంటున్న జీవితం, దాని సమస్యలు వాణీకి తెలియనివా?

ఏం చేయాలి తను?

భర్తను మార్చాలా? లేక... తనే అశాంతితో రాజీపడాలా?

ఆటో ఆగింది.

వాణీజ్ఞానప్రసూన ఎదురుగా ఉన్న అప్ స్టెయిర్స్ హౌస్‌లోకి వెళ్ళిపోయింది.

వాళ్లిద్దరిదీ బాల్యస్నేహం.

ఇద్దరిమధ్యా మంచి అవగాహన ఉంది.

ఇద్దరిదీ ఒకే రకం జీవితం కనుక మరింత సన్నిహితులయ్యారు.

అలేఖ్య ఇంట్లో అడుగుపెడుతుంటే మధు ఏడ్పు గట్టిగా వినిపిస్తోంది.

తల్లిని చూడగానే ఇంకా రాగం పెంచింది.

పద్మజ తాపీగా స్కూల్ వర్క్ చేసుకుంటోంది.

"ఏమే అదలా ఏడుస్తుంటే రాయిలా కూర్చుంటావా?" పెద్దకూతుర్ని కోప్పడింది.

"నేనేం చేయనమ్మా?... కాఫీకి పాలు లేవు. హార్లిక్స్ ఇస్తానంటే వద్దని ఏడుపు మొదలుపెట్టింది"

"నన్ను... నన్ను... కొత్తలేదూ?" అంది మధు ముద్దుముద్దుగా.

ఉదయంనుంచి ఆఫీస్‌వర్క్ వలన అలేఖ్యకు విసుగ్గా ఉంది.

రోజూ సాయంత్రం తను వచ్చేసరికి ఏదో పోట్లాటే!

పన్నెండేళ్ళున్న పద్మజకూ జ్ఞానం రాలేదు.

తండ్రికి వచ్చిందా దానికి రావటానికి?

ఏనాడూ పిల్లలు ఏం చేస్తున్నారన్న విషయం ఆయనకు పట్టలేదు.

అన్నీ తనే చూసుకోవాలి.

'ఆఫీస్... పేకాట...' అదేఆయన ప్రపంచం.

'ఇల్లు... ఇల్లాలు... పిల్లలు' ఆయనకు గుర్తురావు.

మధును బుజ్జగించడానికి పద్మజను వాళ్లు తిట్టింది.

దాంతో మధు ఏడ్పు తగ్గింది.

స్వీట్స్ ఇద్దరికీ పంచి ఇచ్చి వంటకు

లేచింది.

పిల్లలిద్దరూ టి.వి.లో ప్రసారమవుతున్న బాలమందిరం చూస్తూ కూర్చున్నారు.

రాత్రి ఎనిమిదిన్నరకు మధు, పద్మజలు భోంచేసి పడుకున్నారు.

అభిమిత్ర రాలేదు పదయినా... పదకొండయినా...

అలేఖ్య భోంచేసి టి.వి ఆఫ్‌చేసి సౌండ్ పూర్తిగా తగ్గించేసి కదులుతున్న బొమ్మలను తదేకంగా చూస్తూ కూర్చుంది.

గోడ గడియారంలో పన్నెండు దగ్గర కల్సుకున్న పెద్దముల్లు, చిన్నముల్లు మసక మసకగా కనిపించాయి అలేఖ్య కళ్ళకి...

మూసిన తలుపు వంక చూసింది.

తలుపు తడుతున్నట్లు శబ్దం వినిపిస్తుందేమోనని చెవులు రిక్కించి విన్నది.

'ఊహూ...' లాభం లేకపోయింది.

అర్ధరాత్రి నిశ్శబ్దంలో గోడగడియారం శబ్దం తప్ప మరేదీ ఆమెకు వినిపించడం లేదు.

మొదట తారీకున ఈ నిరీక్షణ తనకి అలవాటే!

'అయిదింటికల్లా వచ్చేస్తాను అలూ!' ఉదయం నమ్మకంగా చెబుతాడు.

'వాగ్దానం నిలబెట్టుకున్నదెప్పుడు?'

ఏ అర్ధరాత్రో ఇంటికి చేరడం, పేకాట –డ్రింక్స్ పార్టీలు మానమని తను ప్రాధేయ పడటం, ఏడ్వటం మిగిలింది కానీ భర్త తన అలవాట్లు మానెయ్యలేదు.

ఒంటిగంట ప్రాంతంలో... అభిమిత్ర తలుపుకొట్టాడు.

అలేఖ్యకింకా ఆలోచనలతో నిద్రపట్టలేదు.

లైట్‌వేసి తలుపు తీసింది.

అభిమిత్ర పెద్దపెద్ద అంగలతో వచ్చి మంచంమీద వాలిపోయాడు.

భోజన ప్రసక్తి అనవసరమని నిశితంగా చూస్తూ మంచంమీద కూర్చుంది.

భర్త వాలకం చూస్తుంటే సెగలు పొగలు వస్తోంది.



"అన్నమాట ప్రకారమే వచ్చేసారే?" భర్తను తట్టి అడిగింది.

అభిమిత్ర మత్తుగా మూల్గాడు.

అలేఖ్య చేతులను గుండెలకు హత్తుకున్నాడు.

"బాగుంది సరసం..." విదిలించుకుంది.

"కపగాస్.. డార్..లింగ్" ఆమెకేసి తిరిగి పడుకున్నాడు.

లైటు వెలుగుకి మధులేచి కూర్చుంది.

"పడుకోవే!" అని అలేఖ్య మధుని నిద్రబుచ్చి వచ్చేసరికి అభిమిత్ర నిద్రలోకి జారిపోయాడు.

అలేఖ్య హతాశురాలైంది.

భర్త జేబులు వెదికింది.

సిగరెట్ పెట్టె, లైటర్, చెక్క పొట్లాలు, బస్‌పాస్ తీసింది.

ఆఖరున తగిలిన పర్స్‌లో ఇరవై రూపాయలున్నాయి.

అలేఖ్య వణికిపోయింది.

రెండువేలకు మిగిలినవి ఇవా?....

లేపి నాల్గు అడుగుదామనుకుంది. ఈ అర్ధరాత్రి తను గోలపెట్టడమే కానీ ఏం ప్రయోజనం? తన భర్త ఎందుకిలా మారాడో అర్థంకాని అలేఖ్య కళ్లనుండి వేడి కన్నీరు కనుకొలుకులనుంచి జాలువారుతుంటే బాధగా కళ్ళు మూసుకుంది.

"లేవే అమ్మా!" ఆరున్నరయినా తల్లి లేవకపోవడంతో పద్మజ తట్టి లేపింది.

"అప్పుడే తెల్లారిందా?" బద్ధకంగా లేచింది అలేఖ్య.

పిల్లలిద్దర్నీ స్కూలుకు పంపించేసరికి టైము ఎనిమిదయింది.

అలేఖ్య స్నానం చేసి వంట ప్రయత్నంలో ఉండగా అభిమిత్ర లేచాడు.

అలేఖ్య మాట్లాడలేదు.

అభిమిత్ర మొహం కడుక్కుని గుమ్మం దగ్గరున్న ఈజీచైర్లో కూర్చున్నాడు.

అలేఖ్య కాఫీ త్రాగసాగింది.

"నాకు లేదా అలూ?"

"కాఫీకంటే విస్కీ బాగుంటుంది కదా?"

"భలే దెబ్బకొట్టావ్..."

అలేఖ్య కాఫీ తెచ్చి అభిమిత్రకిచ్చింది.

"ఏం వండుతున్నావ్?"

....

"కోపం వచ్చినట్టుందే?"

"వస్తే ఏం ఉపయోగం?"

"సమ్మెచేస్తావు" పెద్దగా నవ్వాడు.

అలా ఎందుకు నవ్వాడో అలేఖ్యకు అర్థం కాలేదు.

బియ్యం తేవటానికి ప్రక్కగదిలోకి వెళ్ళింది.

"అలూ! నా సిగరెట్ పెట్టెకూడా తీసుకురా!"

అలేఖ్య సిగరెట్ పెట్టె, లైటర్ తెచ్చి అభిమిత్రకిచ్చింది.

అభిమిత్ర సిగరెట్ కాలుస్తూ అక్కడే కూర్చున్నాడు.

ఎలా క్రాస్ చేయాలో అలేఖ్య ఆలోచిస్తోంది.

ప్రతీ నెలలాగే ఈ నెల జరిగిందేమోన

వి భయంగా ఉందామెకి.

ఇలాగైతే సంసారం ఎన్నాళ్ళు నిలబడుతుం..ది?

ఈయనకంటే చిన్న జీతగాడు మరిది అభిరాం హౌసింగ్‌బోర్డుద్వారా ఇల్లు కట్టాడు.

నెలకు నాలుగువేలు వస్తున్నా తమకీ దరిద్రమే!

"జీతం ఇచ్చారా?" మామూలు ధోరణిలో అడిగింది అలేఖ్య.

"లేదు! మా బిల్లింకా తయారవ్వలేదు.. జీతం ఇవ్వగానే నీకిస్తానని ప్రామిస్ చేసాను కదా?"

"నిజం?" అంది అభిమిత్రకేసి సూటిగా చూస్తూ.

"నీకంతా అనుమానమే!..."

"కాదు... భయం"

"ఆ మాత్రం నమ్మకం లేకపోతే ఎలా?"

"మరి రాత్రి అంత లేటయిందేం?"

"ఉదయ్ కుమార్ పేకాట్లో నెగ్గాడు. పార్టీ ఇచ్చాడు"

అలేఖ్యకు నమ్మాలని ఉంది.... నమ్మలేనట్లుంది..

ఎటూ వితర్కించుకోలేకపోయింది.

అలా జరగకపోతే తను అదృష్టవంతురాలే!

అన్నయ్య కూతురు పెళ్ళికి వెళ్ళొచ్చు! పిల్లలతో అంతదూరం వెళ్ళిరావడం ఖర్చులతో పనే! అయినా తప్పదు. అన్నయ్య మరీమరీ వ్రాస్తున్నాడు.

"మీ అలవాట్లు నెమ్మదిగా మానుకోండి మనకీ సంసారం పెరుగుతోంది"

"మళ్ళీ ఏదయినా?"

"చాల్లెండి... ఈ ఇద్దర్నీ ప్రయోజకుల్ని చేస్తే చాలు" అంది నవ్వుతూ.

ఈ విషయంలో కూడా అలేఖ్యే చొరవ తీసుకుంది. మధు పుట్టగానే ఆపరేషన్ చేయించుకుంది. అభిమిత్రకింకా మగబిడ్డ ఆశ ఉంది.

ఈసారీ ఆడపిల్ల పుడితే?" భర్తను ఎదురుప్రశ్న వేసింది.



## వార్త

"ఏంటోయ్ రామం? అంత హుషారుగా వున్నావ్?"

"ఆ... ఏంలేదు. ఇందాక వార్తల్లో రథం ముగ్గేస్తూ తప్పిపోయినవారి పేర్లలో మావిడ పేరు కూడా చదివాను. అందుకు—" పట్టలేనంత ఆనందంగా చెప్పాడు.

—ప్రకాష్మైల్ (నందికొట్కూరు)

ఏదో పాత నమ్మకాలతో సంసారం సెంచుకోవడం ఆమెకు నచ్చలేదు. మారుతున్న విలువలకు ప్రాధాన్యం ఇవ్వడం ముందుచూపున్నవారు చేస్తారు, సుఖపడతారు. కొన్నాళ్ళు అభిమిత్ర ముభావంగా ఉన్నా ఆమెను అర్థం చేసుకున్నాడు.

"ధరలు పెరుగుతున్నాయి. మన అవసరాలు పెరుగుతున్నాయి. కానీ ఆదాయం మాత్రం పెరగడం లేదు. అలాంటప్పుడు.. .." ఆమె మాటకు అడ్డుపడ్తూ...

"ఆర్థికమంత్రిలా ఉపన్యాసాలివ్వకు బాబూ!"

"నావి ఉపన్యాసాలు. మీవి సరదాలు అవునా?... మీరు జాగ్రత్తగా ఉంటే ఈ పాటికి ఇల్లయినా కదుదుం"

"భయపడకు. త్వరలోనే శంకుస్థాపన చేద్దాం! ఇల్లు కట్టడం పెద్ద బ్రహ్మవిద్యేమీ కాదు"

"ఇప్పటిదాకా చేయలేని వాళ్ళం ముందరేమి చేస్తాం? ఈలోపున పిల్లలు పెళ్ళికెదుగుతారు"

"అలా ఆడపిల్లల్ని కన్నందుకు సిగ్గుపడాలి నువ్వు"

"నాతోపాటు మీరూనూ..."

జీతం క్లబ్‌లో తగలెయ్యనందుకు అలేఖ్యకు సంతోషంగానే ఉంది.

అదేరోజు సాయంత్రం అలేఖ్య ఆఫీస్‌నుంచి వచ్చేసరికి అభిమిత్ర ఇంటివద్దే ఉన్నాడు

'ఇదేదో ప్రళయమే!' అనుకుంది.

కాఫీ పెడుతుండగా అభిమిత్ర వంటింట్లోకి వచ్చి జీతం రెండువేలు అలేఖ్య చేతికందించాడు. అలేఖ్య కళ్ళల్లో వెలుగు తాండవించింది. డబ్బుకన్నా భర్త మంచిదారిన పడుతున్నాడన్న ఆనందం ఎక్కువగా ఉంది.

మర్నాటినుంచి అలేఖ్య పెళ్ళి ప్రయాణంలో ఉంది.

పుట్టింటికి వెళ్ళి నాల్గయిదు సంవత్సరాలవుతోంది.

చేంజి రావటం, పిల్లలకు సెలవులు రావటం రెండూ కల్సి వచ్చాయి.

పిల్లలతో బయలుదేరిన అలేఖ్యను రాయ్‌పూర్ ట్రైన్ ఎక్కించాడు అభిమిత్ర.

పెళ్ళి పూర్తయింది.

వచ్చిన బంధువులు, చుట్టాలు అందరూ వెళ్ళిపోయారు.

అలేఖ్య కూడా తిరుగు ప్రయాణంలో ఉంది.

సెలవున్నది కదాని అలేఖ్య అన్న ఫణీంద్రకుమార్ ఆగమన్నాడు.

"మా మరదుకు బంగారమంటే మోహం మొత్తిందా? రోల్డ్‌గోల్డ్ పెడుతోంది" ఓ సాయంత్రం పెరట్లో కూర్చున్న అలేఖ్యను వదినగారు హాస్యం చేసింది.

అలేఖ్య ఉలిక్కిపడి చూసింది.

"వదినా! ఇది యాభైరూపాయల రోల్డ్‌గోల్డ్ నెక్లెస్ కాదు. అయిదువేల రూపాయల గోల్డ్ నెక్లెస్"

"పోనీ కంసాలికి చూపించి చూడు"

అలేఖ్య వెంటనే పద్మజ చేత కంసాలి పీరాచారి వద్దకు పంపింది.

తిరిగి వచ్చిన పద్మజ "ఇది రోల్డ్‌గోల్డ్‌ద

టమ్మా!" అంది.

అలేఖ్యకు కళ్ళు తిరిగాయి.

తన భర్తమీద పెంచుకున్న నమ్మకం శిఖరంనుంచి లోయలోకి పడిపోయినట్టయింది.

వెంటనే ఆ సాయంత్రం తిరుగు ప్రయాణమైంది.

"ఏమ్మా! నాల్గురోజులుంటానన్నావుగా?" అర్థాంతరంగా తన చెల్లెలు ప్రయాణమవటం అర్థంకాక ఫణీంద్రకుమార్ అడిగాడు

"ఏమందన్నయ్యా! వెళ్ళివస్తా!"

జరిగింది తనూహించగలిగింది.

ఇది భర్త పనే!

నెక్లెస్ అమ్మి డబ్బు పట్టుకొచ్చి ఉంటారు. తెలియకుండా దాని స్థానంలో డూప్లికేట్ పెట్టారు.

ఛీ! ఇలాంటి దగాకోరుని ఎక్కడా చూడం...

ఆమె ప్రాణం ఉడికిపోతోంది.

"నా మాటలకు కోపం వచ్చి వెళ్ళిపోతున్నావా?" వదినగారు అడిగింది.

జరిగినది వదినతో ఏం చెబుతుంది?

లోకువ కాదూ?...

ఇంటికి రాగానే భర్తమీద చండికల పడింది.

"నన్ను క్షమించు అలూ!" అంతకుమించి మరేం మాట్లాడలేకపోయాడు.

అలేఖ్య జీవచ్ఛవంలా తయారయింది.

ఏదో యంత్రంలా ఆఫీసుకు వెళ్తోంది.

తప్పనిసరిగా ఇంటిపనులు చేస్తోంది.

అభిమిత్రతో మాట్లాడటానికే ఆమెకు అసహ్యం వేస్తోంది.

ఓ వారం పోయాక అభిమిత్ర భార్యను పలకరించాడు.

ఆమె మాట్లాడలేదు.

అభిమిత్ర ఖిన్నుడయ్యాడు.

అలేఖ్య ముందు తను తప్పుపట్టడం అతనికి మనస్థాపంగానే ఉంది.

పలురకాల భార్యను బతిమాలాడు! వాగ్దానాలుచేశాడు!!



## పేరులో....

ముగ్గురు తాగుబోతులు ఇలా మాట్లాడుకుంటున్నారు.

"నేను పుట్టే సమయానికి మా నాన్న అమెరికాలో వున్నాడట. అందుకని నాకు అమెరికా అని పేరు పెట్టారు."

"నాకూ అంతే" అన్నాడు రష్యా.

"నాకు అసలు పేరే పెట్టలేదు. నేను పుట్టేటప్పుడు మా నాన్న ఏ దేశంలో వున్నాడో తెలియలేదట—"

—దుర్గాశేఖర్ (తగరపువలస)

అవన్నీ నీటి మూటలుగా కనిపించాయి అలేఖ్యకు.

"ఇలా జావకారిపోతే ఎలాగే?" అలేఖ్య ను ఓరోజు ఆఫీస్‌లో నిలవేసింది వాణీజ్ఞాన ప్రసూన.

మానసిక ఆందోళనతో దేహిక ఆరోగ్యం చెడింది!

బాగా చిక్కిపోయింది.

నీర్సంగా కనిపిస్తోంది...! మందులు మింగుతోంది.

"ఏం చేయను? ఆయన్ని మార్చే శక్తి నాకు లేదు"

"అలా నిరాశ పడితే ఎలా? దీక్షగా చేస్తే కృషి ఫలించకపోదు"

"నాకేమాత్రం నమ్మకంలేదు"

"ఈసారి ప్రయత్నించు! విజయం నీదే!"

అలేఖ్య ఆశగా చూసింది.

"నువ్వు ఉద్యోగం ఓ ఆరునెలలు సెలవుపెట్టు. రిట్రెంచ్‌మెంట్‌లో తీసేసారని చెప్పు. సంసారం తనమీద ఆధారపడితే ఆ మనిషికి తెలియకపోదు"

వాణీజ్ఞానప్రసూన ఐడియా అలేఖ్యకు నచ్చింది.

కానీ అనుమానం వచ్చింది. అది గాలిలో పెట్టిన దీపంలాగుంటే?...

"నీ ఇష్టమొచ్చినట్లు ఫ్యూచర్ని ఫోర్‌కాస్ట్ చేయకు. శంకిస్తే ఏ పనీ చేయలేం! బెస్ట్‌ఆఫ్ లక్!"

అభిమిత్ర జీతం తీసుకుని బయటకు వచ్చాడు.

ప్రణీత్ స్కూటర్ తీసి స్టార్ట్‌చేస్తూ "రా గురూ! ఇప్పటికే ఆలస్యమైపోయింది. టేబుల్స్ దొరకవు..." అన్నాడు.

అభిమిత్ర సందిగ్ధంగా నిలబడిపోయాడు.

కోరికలు ముందుకు వెళ్ళమంటున్నాయి

అనుభవం ఆగమంటోంది! ఆలోచించ మంటోంది.

ఈ సంఘర్షణ ఉదయాన్నుంచే పీడిస్తోంది!

ఇదివరకులా తను వేషాలు వేయడం కుదరదు.

అలేఖ్య ఉద్యోగం లేక ఖాళీగా కూర్చుంది.

ఇన్నాళ్ళూ తనకీ బాధ లేకపోయేది.?

సంసారాన్ని అలేఖ్య చూస్తుందన్న ధీమా ఉండేది.

ఇప్పుడు అలేఖ్య మాత్రం ఏం చేయగలదు?

ఒకవేళ మామూలుగా జీతం క్లబ్‌లో పేకాట ఆడేసి, డ్రింక్ తాగేసి వెళ్ళటం కుదరదు. అలా వెళితే నెలంతా నరకం...

"రాగురూ! ఆగిపోయావేమిటి?"

అభిమాత్ర సిగరెట్ వెల్గించాడు.

ఆలోచనలతో తలపగిలిపోతోంది.

అటా?... ఇటా...

'రామ' అని చెప్పడానికి నోరు రాలేదు.

తన అదృష్టం బాగుండి ఈరోజు గెలవచ్చు కదా?...

వద్దంటే అయిదారువేలు వస్తాయి.

క్రితంసారి దిలీప్‌కు రాలేదూ?!

ప్రణీత్ పోరవ్ కొట్టాడు.

అభిమిత్ర వెళ్ళి అతని వెనుకసీట్లో కూర్చున్నాడు.

చివరికి కోరికే జయించింది.

అతడి కళ్ళముందు ఈ దశలో భవితవ్యం లేదు. వర్తమానం ఉంది. అదయినా పేకముక్కలే కనిపిస్తున్నాయి.

రకరకాల జూదాలతో క్లబ్ రద్దీగా ఉంది.

అభిమిత్ర లోపలకు అడుగుపెడుతుండగా పరుగెత్తుకుంటూ వచ్చిన అన్వేష్ అతన్ని ఆపాడు.

''ఇక్కడుంటావని ఊహించాను. అలాగే ఉన్నావు'' అన్నాడు అన్వేష్ వగరుస్తూ.

''ఏం కొంప మునిగింది?'' అభిమిత్రకు విసుగ్గా ఉంది.

''శాతవాహన ఆత్మహత్య చేసుకున్నాడు''

అభిమిత్ర ప్రమాన్పడిపోయాడు.

''వాడిగురించి వల్లురూ రావటాన్కి ఆలస్యమవుతుందిట. అందుకని వాడి తల్లిగారు మిగతావి చూడమని చెప్పారు. అందుకే నీ కోసం పరుగెత్తుకుంటూ వచ్చాను''

అభిమిత్ర క్లబ్‌నుండి బయటకు వచ్చాడు.

ప్రణీత్ పిలుస్తున్నా వినిపించుకోలేదు.


విచారంతో అభిమిత్ర ముఖం తడ్సిపోయింది.

అన్వేష్‌తోపాటూ ఆటో ఎక్కాడు.

''హాయిగా బ్రతక్క చావటమెందుకురా? అయినా అంత చచ్చేంత సమస్య ఏమొచ్చింది వాడికి? సంసారాన్ని ఏం చేద్దామని?''

మనవాడి సంగతి తెల్సుకదా?! డబ్బంతా పేకాటకి, తాగుడికి ఖర్చుపెట్టేవాడు. దానికై వాళ్లావిడ ఏదో అందిట... దాంతో... మనవాడు...''

''చెప్పకు ప్లీజ్...'' తలపట్టుకున్నాడు అభిమిత్ర.



అదే కథను తనకు అన్వయించుకున్నాడు

బంగారంలాంటి జీవితం వ్యసనాలకు బలైపోతోంది.

ఏమిటి చివరకు మిగిలింది?

"ఏమి(త్రా! అలా అప్‌సెట్ అయిపో యావు... తేరుకో! ముందర వనంతా మనమే చూసుకోవాలి"

ఆటోవెళ్ళి శాతవాహన ఇంటిముందాగింది.

ఆ ఇల్లు ఏడ్పులతో దద్దరిల్లిపోతోంది.

చుట్టుపక్కలవారు గుమికూడి సాను భూతి, వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

శాతవాహన శవాన్ని దహనం చేయటానికి వెళ్ళిన అభిమిత్ర స్మశానం నుంచి తిరిగి వచ్చేసరికి తెల్లవారుజాము రెండు గంటలయింది.

శాతవాహన భార్యకు మిగిలిన డబ్బు ఇచ్చేసి ధైర్యం చెప్పి ఇంటికి బయలుదేరాడు.

గుండెలోని బాధ గొంతుకలోకొచ్చింది.

గొంతులోంచి కళ్ళలోకి ఉరికి కన్నీళ్ళుగా జారిపడ్డాయి.

ఆ జారిన కన్నీటితో దిండు మొత్తం తడిసిపోయింది కానీ అలేఖ్య గుండెలో గూడుకట్టుకున్న బాధ ఇసుమంతైనా తగ్గలేదు.

ఎవరో గుండెలను పిండేస్తున్నట్టు గొంతు నులిమేస్తున్నట్టు ఒకటే బాధ...

ఇంతలో...

"టక్... టక్... టక్..." తలుపునెవరో తడుతున్న శబ్దం.

తలుపులు తెరవాలనిపించలేదు అలేఖ్యకు

"టక్... టక్... టక్..." మళ్ళీ శబ్దం.

"అలేఖ్యా! అలేఖ్యా!" శబ్దంతో పాటూ ఈసారి పిలుపు.

అసహనంగా లేచివెళ్ళి తలుపుతీసింది.

ఎదురుగా... అభిమిత్ర!

నీర్సంగా లోపలకు కూలబడ్డాడు.

అలేఖ్యకు కోపం ఆగడం లేదు.

యధాప్రకారం జీతం తగలేసి వచ్చారు.

తను చెప్పినవన్నీ గాలిలో కల్సిపోయాయి

ఈ నెలంతా ఏం చేయాలి?

"ఇప్పుడిల్లు గుర్తుకొచ్చిందన్నమాట"

"....."

"అవున్లెండి! డబ్బు పోయాక అక్కడెవరుండనిస్తారు కనుక?"

"ఏమిటీ అర్థంలేని వాగుడు"

"అవును. నాది వాగుడు మీరు చేస్తున్నవన్నీ మంచిపనులు. అంతేలెండి! ఎన్ని జన్మలైనా మీరు మారరు కాక మారరు. ఇక మా (బతుకింతే! పెళ్ళాం పిల్లలు కన్నా పేకాటే ముఖ్యమైనప్పుడు పెళ్ళెందుకు చేసుకోవాలి? మీతోపాటూ ఏడ్వటానికా?" అలేఖ్య కోపం ద్విగుణీకృతమైంది.

పద్మజ, మధు ఈ గొడవకి లేచారు.

'ఏం తెల్సుకోకుండా మాట్లాడుతుందేమిటి ఈడియట్!' విసురుగా లేచాడు.

అలేఖ్యను పట్టుకుని తన్నాలనుకున్నాడు.

పిల్లలు లేవటంతో కోపాన్ని నిగ్రహించుకున్నాడు.

"నోర్మూసుకుని పడుకో!"

"ఇన్నాళ్ళూ నోరుమూసుకుని ఉన్నందుకేగా మీరిలా తయారయ్యారు?"

అభిమిత్ర బట్టలు మార్చుకోకుండా మంచం ఎక్కి పడుకున్నాడు.

అలేఖ్య అడుగుతున్నా సమాధానం చెప్పలేదు.

అతనికి శాతవాహన అంతిమయాత్ర కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోంది.

ఉదయం ఆరుగంటలు కావస్తోంది.

అప్పుడే నిద్రనుంచి లేచిన అభిమిత్రకు ఇల్లు తుడుస్తున్న పద్మజ కనిపించింది. పేంటు జేబులోంచి జీతం తీసి "ఇది మీ అమ్మకిచ్చిరా!" అని లుంగీ చుట్టుకుని బాత్రూమ్‌కు వెళ్ళాడు.

యధాతథంగా జీతం ఇవ్వడం అలేఖ్యకు ఆశ్చర్యంగానే ఉంది.

'పేకాటకి వెళ్ళలేదా? మరి రాత్రి అంత లేటయిందేం? అంత రాత్రిదాకా ఏం చేస్తున్నట్టు?'

కాలకృత్యాలు తీర్చుకున్న అభిమిత్ర బైటకు వెళ్లటాన్కి బట్టలు వేసుకుంటున్నాడు.

"ఈ కాఫీ మీ నాన్నగార్కి ఇచ్చిరా!" పద్మజను పురమాయించింది.

ఈ తెరబాగోతాలు అయిదారు రోజులు గడిచాయి.

ఒకర్నొకరు చూసుకుని మాట్లాడుకోవటాన్కి సందేహించుకున్నారు.

చివరికి అలేఖ్యే చొరవచేసి మాట్లాడింది

భర్తను అపార్థం చేసుకున్నందుకుగ్గాను ఆమె చింతించింది.

ఈ వేళ శాతవాహన చావు గండంలో గడిచిపోయింది.

మరి... మరి రేపే వేళ?

అలేఖ్య ఆలోచనలు వచ్చే వేళమీదున్నాయి.

ఓ ఆదివారం వాణీజ్ఞానప్రసూన వచ్చింది.

అలేఖ్య పిల్లల కోసం చెగోడీలు తయారు



అలానా

"వాడి చాలా మంచి జాతకమోయ్. నే పుట్టాకే మా అప్పులన్నీ తీరిపోయాయట—"

"ఆహా?!
ఎలా?"

"మా ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బుతో—"

—దుర్గాశేఖర్ (తగరపువలస)

చేస్తోంది.

"రావే! దగ్గరగా ఉంటూ దూరమైపో యావు"

"మా అన్నయ్య పేరుమీద ఎంచక్కా అన్నీ చేసుకుతింటున్నావు"

పద్మజ, మధు విశ్శబ్దంగా హోమ్‌వర్క్ చేసుకుంటున్నారు.

స్నేహితులిద్దరూ వెగోడీలు తింటూ హాల్‌లో కూర్చున్నారు.

"ఏం అంటున్నాడు మా అన్నయ్య? ఎలా ఉంది ప్రోగెస్"

"అప్పుడే ఏం చెప్పనే? ఇప్పటిదాకా బాగానే ఉంది. ఏదో మొక్కుబడిగా ఇంటికి వస్తున్నారు. కానీ నాతోఏం మాట్లాడటం లేదు. తరచి అడిగినా వినుక్కోవడం తప్ప ఏం సమాధానం చెప్పడం లేదు.

"మరి క్లబ్‌కు వెళ్ళడం లేదా?"

"లేదనే అన్వేష్ చెబుతున్నాడు"

"అదీ నిజమే! అభిమిత్ర లేని క్లబ్ వెలవెలబోతున్నదని అతని ఫ్రెండ్స్ గోలపెడుతున్నారట"

అలా స్నేహితులిద్దరూ పిచ్చాపాటి మాట్లాడుకుంటూ కూర్చున్నారు.

ఆ నెల జీతం అందుకున్న అభిమిత్ర భార్యను కేకేసి ఇచ్చాడు.

"నా దగ్గరెందుకూ? మీరే ఖర్చు చేయండి..."

"అంత నమ్మకం ఉందా నీకు?"

"అలా హెచ్చరించావనే కదా నామీద కోపంతో మాట్లాడటం కూడా మానేశారు?" అభిమిత్ర జవాబు చెప్పకుండా డబ్బు సోఫాలో పడేసి బయటకు వెళ్ళబోయాడు.

"ఎక్కడికి అంత అర్జంటుగా వెళ్ళిపోతున్నారు?"

"నేనెక్కడికి వెళ్ళినా క్లబ్‌కి మాత్రం కాదులే!"

"అలాని కాదు. టిఫిన్ చేసాను కాస్తాగండి"

"ఇప్పుడు నాకే టిఫినూ వద్దు"

"మీ సంపాదనే కానీ మీ క్షేమం మాకక్కర్లేదా? లేక డబ్బిచ్చి వెయ్యి దులుపేసుకుని పోవటానికి ఇదేమైనా హోటలా?"

అభిమిత్రకు ఇంకా భార్యమీద కోపం పోలేదు.

భార్య తనని కంట్రోల్ చేయటానికి ప్రయత్నించడం ఎంతో కష్టంగానే ఉంది.

అభిమిత్రకిష్టమైన జీడిపప్పు ఉప్మా తీసుకొచ్చి టీపాయ్ మీద పెట్టింది.

అయిష్టంగానే తినడం మొదలుపెట్టాడు.

"ఎలాఉంది ఉప్మా?"

"నీ మొహంలా ఉంది"

"మునుపు నా మొహం బావుందనేవారుగా?"

"అప్పుడు! ఇప్పుడు కాదు..."

ఇంతలో పద్మజ, మధు స్కూలునుంచి వచ్చారు.

మధు సర్కస్ మాట తల్లికి గుర్తుచేసింది.

అలేఖ్యకు వెళ్లాలనే ఉంది.

భర్తతో షికారుకు వెళ్ళి చాలారోజులైంది

"ఏమండీ! మధు కోర్కె విన్నారుగా

వెళ్దామా?"

"నేనెందుకూ? పిల్లలు, నువ్వు వెళ్ళండి"

"పిల్లలు సంబరపడుతున్నారు ప్లీజ్! రండి"

నాల్గయిదు నెలలు గడిచాయ్!

అభిమిత్రలో మార్పు అలేఖ్య గ్రహించింది.

కానీ ఇది తాత్కాలికం... అని భయం పట్టుకుంది.

ఇంతలో ఫణీంద్రకుమార్ అయిదువేల రూపాయలకు పాలం డ్రాఫ్ట్ పంపించాడు.

అలేఖ్య ఆలోచించి భర్తకిచ్చింది.

"నాకెందుకూ?"

"ఈ మధ్య పార్టీల్లేవుగా? అందుకే పరధ్యాన్నంగా కనిపిస్తున్నారు. ఈ డబ్బు పోయినా ఫర్వాలేదు. క్లబ్ కెళ్ళిరండి"

"నాకే పార్టీలక్కర్లేదు"

"ఏం పెళ్లాం డబ్బుతో క్లబ్ కెళ్ళకూడదా?"

"ఏదీ కూడదనే మానివేయటమా! మళ్ళీ రొంపిలో దిగితే బయటకు రావటం కష్టం. పాత అలవాట్లకి... స్వస్తిచెప్పాను"

భర్త మాటలు విన్న అలేఖ్యకు ఏనుగెక్కినట్టుంది.

భవిష్యత్తు తీయగా పల్కరిస్తోంది.

తన జీతం బ్యాంకులో వేసి దాస్తుంటే నాల్గయిదేళ్ళలో ఇల్లు కట్టుకోవచ్చు.

తన కోరిక ఫలించబోతోంది.

దీనికంతటికీ కారణమైన వాణీజ్ఞానప్రసూనకు మనస్సులో పలువిధాలా ధన్యవాదాలర్పించింది.

ఇక తను ఉద్యోగం చేసినా ఫర్వాలేదు.

భర్త ఇక చెడు అలవాట్ల జోలికి వెళ్ళడు.

సెలవు క్యాన్సిల్ చేసుకొని తిరిగి ఉద్యోగంలో చేరింది.

సాయంత్రం ఆఫీస్నుంచి వచ్చిన అభిమిత్రకు అలేఖ్య ఇంటిదగ్గర కనిపించలేదు.

పద్మజను అడిగితే "అమ్మ ఆఫీసుకెళ్ళిం



## స్టాప్

"అదేంటీ? బస్సులన్నీ 'స్టాప్స్'ల్లో కాకుండా బట్టషాపుల దగ్గర ఆగుతున్నాయే?"

"అయ్యో నీకింకా తెలీదా? మొన్నట్నుంచి సిటీ బస్సుల్లో డ్రైవర్లని కండక్టర్లని ఆడవాళ్లని నియమించారు.

—పైడిమర్రి సుబ్బరత్నం (కడప)

ది'' అని చెప్పింది.

ఇంతలో అలేఖ్య ఆఫీస్‌నుండి వచ్చింది.

"మళ్ళీ ఉద్యోగంలో ఎలా చేరావు?"

అలేఖ్య కాఫీకలుపుతూ జరిగినదంతా చెప్పింది.

తన భర్త ఇక చెడు వ్యసనాల జోలికి వెళ్ళదన్న ఉద్దేశంతో!

"అమ్మ దొంగా! ఎంత పని చేశావు?" అంటూ అలేఖ్యను దగ్గరగా తీసుకోబోయాడు.

"ఉష్... పిల్లలు...." అంటూ తప్పించుకుంది.

